# 13
# “ఇదే సమయం”

రక్షణ అనే పఠనం కేవలం శ్రేష్ఠమైన సాధనమై యుండకూడదు. ప్రభువు ప్రసాదించే రక్షణను ఒక వ్యక్తి అంగీకరించేలా కదిలింపబడక పోయినట్లయితే, అది దాని సంపూర్ణ ఉద్దేశాన్ని నెరవేర్చినదై యుండదు. అది అతన్ని ఏదో ఒక విధంగా మార్చకపోయినట్లయితే, ఈ స్టడీ మీద పెట్టిన సమయం వ్యర్థమైపోయినట్టే.

## స్వ పరీక్షకు సమయం

ఇది స్వ పరీక్ష సమయం. నీ ఆత్మ యొక్క అవసరతను గూర్చి బహు యథార్థంగా నిన్ను నీవు పరిశీలించుకొనవలసిన సమయమిది. ఆత్మసంబంధమైన అవసరతలేవో నేను నిర్ణయించలేను; కేవలం నీవు మాత్రమే ఆ పని చేయగలవు. దేవుని వాక్యము యొక్క ఉపదేశం మీద ఆధారపడి నీవు ఈ పని చేయవలసి యుంటుంది.

మొదట, దేవునియందు, ప్రభువైన యేసునందు, బైబిలునందు నీవు నిజంగా నమ్మిక ఉంచియున్నావా అని నిన్ను నీవే ప్రశ్నించుకో. నీకు చాలా సందేహాలుంటే, నీకు ఈ పుస్తకం యిచ్చిన వ్యక్తితో సంప్రదించు, తరువాత స్టడీని ఏర్పాటు చేసికోవచ్చు. బైబిలు చదువుతునే ఉండుమని నేను నిన్ను కోరుతున్నాను. “విశ్వాసము క్రీస్తును గూర్చిన వాక్యంవలన కలుగుతుంది” (రోమా 10:17; యోహాను 20:30, 31ని కూడా చూడు). నీవు నిజంగా ప్రభువైన యేసునందు విశ్వాసముంచినట్లయితే, నీ విశ్వాసాన్ని ఒప్పు కొనడానికి యిష్టపడతావా?

పైగా, పాప భూయిష్టతను, నశించిన స్థితిని గూర్చి నీవు ఎరుగుదువు గదా? దేవుని సహాయంతో శ్రేష్ఠమైన జీవితాన్ని జీవించడానికి గాను సమర్పించుకొనడానికి నీవు సిద్ధంగా ఉన్నావా?

ఈ పాయింటుకు నీవు “అవును” అని జవాబు యిచ్చినట్లయితే, లేఖనానుసారంగా బాప్తిస్మం పొందేవేమో నిన్ను నీవు ప్రశ్నించుకో. క్రొత్త నిబంధన బోధించినట్టే నీవు బాప్తిస్మం పొందావో లేక “బాప్తిస్మం” అనే ఒక మత కర్మగా దాని నాచరించావో పరిశీలించుకో. పరిచయ భాగానికి తిరిగి వెళ్లు, నీవు పూరించిన ప్రశ్నా పత్రాన్ని చూడు. అక్కడ నీవు ఏమి వ్రాశావో, బైబిలు బాప్తిస్మాన్ని గూర్చి ఏమి బోధిస్తుందో పోల్చి చూడు (4, 5 పాఠాలను రివ్యూ చేయి). బైబిల్లో వర్ణించబడినట్టు నీకు బాప్తిస్మం యివ్వబడకపోతే, లేఖనానుసారంగా నీవు తప్పక తిరిగి బాప్తిస్మం పొందగోరతావు. ఈ పుస్తకం నీకు యిచ్చిన వ్యక్తితో మాట్లాడు; అవసరమైన ఏర్పాట్లు అతడు నీ కొరకు చేస్తాడు.

నీ బాప్తిస్మము లేఖనానుసారమైనదైయుంటే, అప్పుడు ఆరాధనను గూర్చి ప్రశ్నించుకో. క్రొత్త నిబంధనలో ఉన్న సంఘంవంటి దానిలో నీవు ఆరాధించుచూ, సేవించుచున్నావా?

ఏ విధమైన మత శాఖతో నీవు బంధింపబడక యుండవచ్చు. అది వాస్తవమైయుంటే,

నీకు సమీపంలో ఉండే క్రీస్తు సంఘం కొరకు విచారించు. “తమ్మును పరీక్షించ దానికి” క్రీస్తు సంఘములవారు నిన్ను ప్రోత్సహించుతారు (1 యోహాను 4:1 చూడు). దీన్ని చదవడానికి నిన్ను ఆహ్వానించిన వ్యక్తి క్రీస్తు సంఘ సభ్యుడైయుండవచ్చు; అలాగై ఉన్నట్టయితే, నీ ప్రశ్నలను అతడు ఆహ్వానిస్తాడు.

మరోవైపు, నీవు ఏదో ఒక మత సంస్థకు సంబంధం కలిగినవాడవై ఉండవచ్చు. అదే ఒక వాస్తవమైతే, సంఘాన్ని గూర్చి క్రొత్త నిబంధన ఏమని బోధిస్తుందో దాని వెలుగులో నీవు ఆ సంస్థను పరిశీలించవలసియుంటుంది. (6నుండి 11వరకు గల పాఠాలను రివ్యూ చేయి). 11వ పాఠంలో అవుట్ లైన్ చేసిన పద్ధతిని ఉపయోగించు. లేఖనముల యొక్క నమూనాకు నీవు వెళ్లుతున్న సంఘము సరిపోయినట్లయితే, లేఖనానుసారమైన గృహంకొరకు మరి ఎక్కడో వెదుకవలసియుంది.

## విధేయతకు సమయం

ఏమి చేయాలో నీకు అర్థమైనప్పుడు, నీవు యికను తడవు చేయకుండడం అవసరం. వెంటనే నీవు కార్యంలోనికి దిగాలి. మనం మన పఠనం ముగిస్తుండగా, మూడు లేఖన భాగాలను ఆలోచించవలసిందిగా నిన్ను నేను అడుగుతున్నాను:

మొదటిది యాకోబు 4:17. “కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును.” “చేయవలసిన సరియైన కార్యము” నీకు తెలియునా? నీకు బాప్తిస్మం పొందాలన్న సంగతి తెలియునా? నీవు ఎరిగియుండి కూడా ఆలాగున చేయకపోతే, అది పాపం. ప్రభువుకు నీవు పునరుద్ధరింపబడవలెనా? అలా జరిగించకపోతే, అది పాపం. తమ పరంగా మారాలన్న సంగతి నీకు గ్రహింపు అయ్యిందా? ఏమి చేయాలని నీకు తెలుసో అలా చేయకపోతే, అది పాపం.

రెండవ లేఖన భాగము యోహాను 14:15. “మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు.” నీవు ప్రభువును ప్రేమించి, నీవు బాప్తిస్మం పొందనవసరతలో నున్నట్టయితే, నీవు బాప్తిస్మం పొందుతావు. నీవు ప్రభువును ప్రేమించుతూ, పునరుద్ధరింప బడవలసిన అవసరతలో నిలిచియున్నట్టయితే, పునరుద్ధరించబడతావు. నీవు ప్రభువును ప్రేమిస్తూ, మత సంబంధమైన మార్పు చేసికోవలసిన అవసరతలో ఉన్నట్టయితే ఆ మార్పును జరిగించుకుంటావ్.

మూడవ లేఖన భాగము 2 కొరింథీ. 6:2. “–అనుకూల సమయమందు నీ మొర నాలకించితిని; రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడు గదా! ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము.” ఏమి చేయాలో నీకు అర్థమైనప్పుడు నీవు దానిని చేయనియెడల, మూడింటిలో ఏ ఒక్కటైనా సంభవించవచ్చు:

- నీవు లోబడక మునుపు ప్రభువు తిరిగి రావచ్చు. ఆయన రాక కొరకు వేచియుండుమని బైబిలు చెప్పుతుంది, “మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి” (మత్తయి

24:44). అది దేవుని చిత్తమై యున్నట్టయితే, ఆయన ఈ రోజే రావచ్చు.

- నీవు లోబడక మునుపే నీవు మరణించవచ్చు. ఈ ప్రాణం మీద ఏ నరునికిని తన ప్రాణం గుత్తకివ్వబడలేదు. “మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును” (హెబ్రీ. 9:27).
- నీ హృదయము కఠినమైపోవచ్చు. ప్రభువు యొక్క ఆహ్వానాన్ని నరుడు నిరాకరిస్తున్న ప్రతిసారి, అతని హృదయము ఎక్కువ కఠినంగా మారిపోతుంది. ప్రభువునకు లోబడడం కష్టతరంగాను, ఆయనను తృణీకరించడం సులభంగాను మారిపోతుంది. ఒకడు ఎంతగా కఠిన పరచుకొనే అవకాశముందంటే, అతడు మారుమనస్సు పొందడమే అసాధ్యంలా రూపొందుతుంది (హెబ్రీ. 6:4–6). “నేడు మీరాయన మాట వినినయెడల మీ హృదయములను కఠినపరచుకొనకుడి” అని హెబ్రీ. 4:7 కోరుతుంది.

## ముగింపు

“దేవుని యొద్దకు వచ్చుటకు గాను” (హెబ్రీ. 7:25; యాకోబు 4:8), నీవు ఏమి జరిగించావో ఎరగడానికి మనం కలిసి చేసిన పఠనం ప్రయోజనకరంగా ఉందని నిరీక్షిస్తున్నాను. అదే జరిగినట్టయితే మాత్రం, నీవు ఏమి చేయవలసియుందో దానిని చేయుటలో తడవు చేయవద్దని నా మనవి. ఈ పుస్తకం నీ కిచ్చిన వ్యక్తితో మాట్లాడు; నేటి నెమ్మదిని, రేపటి నిరీక్షణను నీవు కనుగొనేలా అతడు నీకు సహాయపడతాడు.

జీవకిరీటం పొందాలనేది నా అపేక్షయై ఉంది (ప్రకటన 2:10). నేను పరలోకం వెళ్లాలనే వాంఛ కలిగియున్నాను. అక్కడ, “దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెను” (ప్రకటన 21:4). నా ప్రియులందరు కూడా అక్కడ ఉండాలని నేను అనుదినం ప్రార్థిస్తాను. నిన్ను కూడ నేను చూడాలని నిరీక్షిస్తున్నాను. దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక!